# మనలను రక్షించదానికి దేవుడు ఒక గొర్రెపిల్లను అనుగ్రహించాడు

## పిల్లలు ప్రభురాత్రి భోజనాన్ని ప్రశంసించదానికి సహాయం చేయండి

క్రింద ఇవ్వబడిన అభ్యాస కార్యక్రమాల నుండి దేనినైనా ఎన్నుకొండి.



టీచర్‌గానీ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయిగానీ ఆదికాండం 22:1–18 నుండి అబ్రాహాము – ఇస్సాకుల కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

ఒక చిన్న బాలుని జీవితాన్ని రక్షించదానికి దేవుడు ఒక గొర్రెపిల్లను ఎలా అనుగ్రహించాడో ఈ కథ వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి.

- దేవుడు అబ్రాహాము విశ్వాసాన్ని ఏ విధంగా పరీక్షించాడు? *(2వ వచనం)*
- అబ్రాహాము దేవునికి ఎంత బాగా విధేయుడయ్యాడు? *(3వ వచనం)*
- వారు ప్రయాణమై వెళ్తున్నప్పుడు ఇస్సాకు ఏమని ప్రశ్నించాడు? *(7వ వచనం)*
- అబ్రాహాము ఇస్సాకుకు ఏమని బదులిచ్చాడు? *(8వ వచనం)*
- అబ్రాహాము ఇస్సాకును చంపకుండా దేవుడు ఎలా ఆపాడు? *(11వ వచనం)*
- దేవుడు బలిఅర్పణ కొరకు ఏం దయచేశాడు? *(13వ వచనం)*
- అబ్రాహాము యొక్క విధేయతను బట్టి దేవుడతనికి ఏ ఆశీర్వాదం దయచేశాడు? *(16–18 వచనాలు)*

ఇస్సాకుకు బదులుగా మరణించిన గొర్రెపిల్లవలె మన స్థానంలో మనకు బదులుగా మరణించిన దేవుని గొర్రెపిల్ల యొక్క శరీరం మరియు రక్తంలో మనం ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడం ద్వారా పాలుపంచుకొంటామని **వివరించండి.**

ఆదికాండం 22:1–18 నుండి అబ్రాహాము మరియు ఇస్సాకు కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. పిల్లలు ఈ నాటికను ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించదానికి ఏర్పాట్లు చేయండి. పిల్లలు రాసిన కవితలను చదివి ప్రశ్నలను అడిగేలా చూడండి.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి. 1. కథకుడు 2. దేవదూత. 3. అబ్రాహాము (కత్తి మరియు తాడు పట్టుకోవాలి)
- చిన్న పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి.
  **ఇస్సాకు,**
  **గొర్రెపిల్ల మరియు**
  **సేవకులు** (సేవకుల చేతిలో కట్టెపుల్లలుండాలి)

**కథకుడు :** 1–6 వచనాల నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "దేవుడు అబ్రహాముతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**దేవదూత :** నీ కుమారుడైన ఇస్సాకును మోరియా పర్వతం మీద బలి అర్పించమని సర్వశక్తిమంతుడైన దేవుడు నిన్ను ఆజ్ఞాపిస్తున్నాడు.

**అబ్రాహాము :** పైకి చూస్తూ "చిత్తం ప్రభువా" అని సేవకులతో " సేవకులారా ఇస్సాకును తీసుకొని రండి కొన్ని కట్టెలు ఒక కత్తికూడా తీసుకొనిరండి" అని అనాలి.

**సేవకులు :** అక్కడి నుండి వెళ్ళిపోయి ఇస్సాకును కొన్ని కట్టెలను, ఒక కత్తిని తెచ్చి అబ్రాహాముకు ఇవ్వాలి.

**అబ్రాహాము :** కట్టెల మోపును ఇస్సాకు వీపు మీద ఉంచి, కత్తి పట్టుకొని ఇస్సాకుతో పాటు నడవాలి.

**కథకుడు :** 7–10 వచనాల నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత "ఇస్సాకు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**ఇస్సాకు :** "నాన్నా దహనబలికి కట్టెలున్నాయి కాని మరి గొర్రెపిల్ల ఏది?"

**అబ్రాహాము :** దేవుడే గొర్రెపిల్లనిస్తాడు.

**ఇస్సాకు :** ఒక టేబుల్ మీదగానీ కుర్చీమీద గాని పడుకోవాలి. (బలిపీఠం లాగా)

**అబ్రాహాము :** ఇస్సాకును తాడుతో బంధించాలి. అతన్ని వధించడానికి కత్తిని పైకెత్తాలి.

**దేవదూత :** "ఆగు! అతన్ని చంపకు, నీవు నీ కుమారున్ని బలిగా అర్పించడానికి వెనుదియ్యలేదు గనుక నీవు దేవునికి భయపడే వాడవని నాకు తెలిసింది.

**కథకుడు :** 11–18 వచనాల నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి.


**గొర్రెపిల్ల :** గదిలో మరొక వైపు నుండి గట్టిగా అరవాలి.

**ఇస్సాకు :** "నాన్నా అదిగో అక్కడ ఒక పొట్టేలు పొదలో చిక్కుకుంది. దేవుడే దహనబలికి మనకు గొర్రెపిల్లనిచ్చాడు.

**అబ్రాహాము :** ఇస్సాకు కట్లువిప్పి "ఆ గొర్రెను తీసుకొని వచ్చి బలిపీఠం మీద బంధించు" అని చెప్పాలి.

**దేవదూత :** "అబ్రాహామా! దేవుని శాశ్వతమైన వాగ్దానం ఏమిటో విను, నీవాయనకు లోబడినందుకు ఆయన నిన్ను ఆశీర్వదించడానికి ఇష్టపడుతున్నాడు. నీ సంతానం విస్తారంగా అభివృద్ధి చెందుతుంది. వారిలో ఒకరి ద్వారా దేవుడు అన్ని జనాంగాలను ఆశీర్వదిస్తాడు".

**కథకుడు :** సహాయపడినవారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.



ఒక గొర్రెపిల్ల పటం గీయండి.

- పిల్లలు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి మన పాపాలను తొలగించడానికి యేసు దేవుని గొర్రెపిల్లగా మారాడని అవి తెలియజేస్తున్నాయని వివరించండి.
- పెద్దపిల్లలు చిన్నపిల్లలకు సహాయపడాలి.

దేవుడు చేసిన వాగ్దానం ఈనాడు యేసుక్రీస్తు ద్వారా మనపట్ల ఎలా నెరవేరిందో చెప్పమని పిల్లల నడగండి. రోమా 6:23 **కంఠస్థం చేయండి.**

**కవిత:** నలుగురు పిల్లలు కీర్తన 27:1,2,13,14 వచనాలు కంఠత చెప్పాలి.

యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు, నేను ఎవరికి భయపడుదును?

యెహోవా నా ప్రాణదుర్గము, ఎవరికి వెరతును? నా శరీరమాంసము తినుటకై దుష్టులు నామీదికి వచ్చినప్పుడు వారు తొట్రిల్లికూలిరి.

సజీవుల దేశమున నేను యెహోవా దయను పొందును నన్న నమ్మకము నాకు లేనియెడల నేనేమవుదును?

యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము, ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము

యెహోవాకొరకు కనిపెట్టుకొని యుండుము.

మనలను రక్షించడానికి దేవుడు గొఱ్ఱెపిల్లను అనుగ్రహించడం గూర్చి పెద్దపిల్లలు ఒక కవితను లేదా పాటను వ్రాయాలి. ఆ పనిని వారు వారంలో ఎప్పుడైనా చేయవచ్చు.

**ప్రార్థన:** "ప్రేమగల తండ్రీ మాకొరకు మరణించడానికి నీ కుమారుణ్ణి దేవుని గొర్రెపిల్లగా పంపించినందుకు వందనాలు. మా అందరి పాపాలను క్షమించగలిగినంత గొప్ప అర్పణను ఆయన అర్పించాడు. మేము ప్రభురాత్రి భోజనంలో పాల్గొన్నప్పుడు ఈ విషయాన్ని జ్ఞాపకముంచుకోవడానికి మాకు సహాయం చేయి. అబ్రాహామువలె మేము కూడా నీకు లోబడడానికి సహాయం చేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net